ఆల్తిలో మా నమ్మకం నువ్వే జగనన్న

విశాలాంధ్ర-కొత్తూరు : మండలం ఆల్తి పంచాయతీలో మంగళవారం మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి పాల్గొన్నారు. తమరగూడ, ఇప్పగూడా, దిగువరాయిగూడా, గుక్కరగుడా, జన్నిగూడ గిరిజనగూడలలో ఎమ్మెల్యే శాంతి ఇంటింటికి పర్యటించారు. సంక్షేమ పథకాలతో గిరిజనుల్లో ఆర్థిక పరపతి పెరిగింది. వారి జీవన శైలిలో చాలా మార్పులు చోటుచేసుకున్నాయని ఎమ్మెల్యే శాంతి అన్నారు. ఆమె వెంట స్థానిక వైసీపీ నాయులున్నారు.

విషాదంలో శ్రీకాకుళం తహసిల్దార్ కుటుంబం

విశాలాంధ్ర- శ్రీకాకుళం రూరల్ : శ్రీకాకుళం తహసిల్దార్‌గా పనిచేస్తున్న వెంకట్రావు భార్య పద్మజ, తల్లి దుర్గమ్మ ఒకే రోజు గంటల వ్యవధిల ఒక్కొక్కరు మృతిచెందారు. గత కొంతకాలంగా తహసిల్దార్ తల్లి లావేరు గ్రామంలో గల దుర్గ ఆలయం ధర్మకర్తగా ఉన్న దుర్గమ్మ (78), అనారోగ్య కారణంగా మంగళవారం వేకువ జామున మృతిచెందింది. విషయం తెలుసుకున్న తహసిల్దార్ భార్య పద్మజ (54), అప్పటికే గుండెపోటుతో శ్రీకాకుళంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేరింది. వైద్యుల చికిత్స అందించి నప్పటికీ కొంత కోలుకుంది. తన అత్త చనిపోయిన విషయాన్ని తెలుసుకున్న తహసిల్దార్ భార్య తీవ్రస్థాయిలో గుండెపోటు ఎక్కువ కావడంతో మృతిచెందింది. దీంతో స్వగ్రామం లావేరు గ్రామంలో విషాదఛాయలు అమలుకున్నాయి.

రాకేష్‌రెడ్డిపై జనసేన దృష్టి..?

విశాలాంధ్ర-పలాస: పలాస నియోజకవర్గం వైసీపీ యువజన నాయకుడు రాకేష్‌రెడ్డిని జనసేన పార్టీలోకి తీసుకు వచ్చేందుకు ఆ పార్టీ యువజన నాయకులు తీవ్ర ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వైసీపీలో ఉన్న రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల్లో మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు విజయానికి కృషి చేసినా ఇప్పటివరకు రాకేష్‌రెడ్డికి పార్టీలో తనకు ఎటువంటి పురోభివృద్ధి లేకపోవడంతో పార్టీ వ్యవహారాల్లో దూరంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో రాకేష్‌పై జనసేన దృష్టిసారించినట్లు సమాచారం. వచ్చే ఎన్నికల్లో టీడీపీతో జనసేన పొత్తు కుదిరితే పలాస నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికలు రసవత్తరంగా సాగే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ తరుణంలో రాకేష్‌రెడ్డి పార్టీ మారితే ఆయన వెంట ఉన్న యువత కూడా అదే బాట పట్టే పరిస్థితులు ఏర్పడవచ్చనని భోగట్టా.

గిరిజనులను నష్టపరిచే జీవోను రద్దు చేయాలి

విశాలాంధ్ర-మందస : రాష్ట్రంలో గిరిజనులకు నష్టపరిచే జీవోలను వెంటనే రద్దు చేయాలని మందస గిరిజనులు డిమాండ్ చేశారు. మంగళవారం మందస అంబేద్కర్ భవనంలో గిరిజన సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు గిరిజనులు మాట్లాడుతూ వాల్మీకి, బోయ, నకిలీ బెంతు ఒరియాలను ఎస్టీలో చేర్చాలని అసెంబ్లీలో చేసిన తీర్మాణాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. గిరిజనులు పండిస్తున్న భూములకు పట్టాలు ఇవ్వాలని అన్నారు. ఈ భూములు సాగు చేస్తున్న ప్రభుత్వాధికారులు, రాజకీయ నాయకులు గాని కనీసం గిరిజనులకు పట్టాలు ఇప్పించకపోవడం దురదృష్టకరమని అన్నారు.

స్వచ్ఛంద మజ్జిగ చలివేంద్రం

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : స్థానిక దీప మహాల్,పెట్రోల్ బంక్ ఎదురుగా శ్రీ బాలాజీ ఫర్నిచర్ షాప్ అధినేత అయిన నీల్ కమల్ శ్రీను ఆధ్వర్యంలో మజ్జిగ కార్యక్రమం ఏర్పాటు చేశారు. పత్రికా విలేకరులతో నీల్ కమల్ శ్రీను మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఎండలు ఎక్కువగా ఉండటం వలన రోడ్డుపైన తిరిగే వ్యక్తులకి నీడతోపాటు నీరు, దొరకపోవడం వలన నా మనసులో ఒక ఆలోచన కలిగిందని, అందుకే మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నామన్నారు. బడుగు బలహీన వర్గాల తో పాటు అందరు మజ్జిగ ను తాగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో వున్న. నాగరాజు, కోణార్క్ శ్రీను, టంకాల కృష్ణ, నీల్ కమల్.శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కస్తూరిబా గాంధీ, జ్యోతిరావు పూలే జయంతి

జ్యోతిరావ్ పూలే ఆశయాలు కొనసాగించాలి : మంత్రి

విశాలాంధ్ర-పలాస : మహాత్మ జ్యోతిరావ్ పూలే ఆశయాలు ప్రతి ఒక్కరు కొనసాగించాలని రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. మంగళవారం వలాసలో ప్రగతి భవనంలో జ్యోతిరావ్ పూలే చిత్రపటానికి మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత మాత ముద్దు బిడ్డ, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, అంటరానితనాన్ని రూపుమాపడానికి, మహిళా విద్యాభివృద్ధికి పూలే ఎంతో కృషి చేశారన్నారు. అంటరాని ప్రజల విద్య, వివక్ష, పేదరికం, ఆర్థిక సమానత్వం నిర్మూలించడానికి ఆయన కృషి అనన్యమైనదని అన్నారు. కార్యక్రమంలో పలాస మండల పార్టీ అధ్యక్షులు పైల చిట్టి, వలాస ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ డబ్బీరు భవానీ, పిఎసిఎస్ చైర్మన్ దువ్వాడ మధుకేశవరావు, సర్పంచ్‌ల సంఘం ఉపాధ్యక్షులు దువ్వాడ రవి, వైసీపీ నాయకులు వెంకటరావు, తమ్మినాన శాంతారావు, బెల్లాల శ్రీనివాసరావు, ఇరోతు హేమంత్, హరినారాయణ, బాడ జగన్నాయకులు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరులో : సంఘ సంస్కర్త జ్యోతిరావ్ పూలే జయంతి సందర్భంగా మంగళవారం మండలం అక్కుపల్లి

ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాతపట్నంలో : కోర్ట్ జంక్షన్ వద్ద సామాజిక తత్వవేత్త ఉద్యమకారుడు, సంఘ సేవకుడైన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెడ్డి శాంతి మాట్లాడుతూ జ్యోతిరావు పూలే 1827 ఏప్రిల్ 11వ తేదీన మహారాష్ట్ర సతారా జిల్లాలోని మాలి కులానికి చెందిన కుటుంబంలో జన్మించారన్నారు. పూలే తండ్రి గోవిందరావు కూరగాయలు వ్యాపారం చేసేవారని, కాలక్రమేణ పీష్వా పరిపాలనలో పూలు వ్యాపారం చేయడం వలన వారి ఇంటి పేరు పూలేగా మారిందన్నారు. పూలే అంటరాని తనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేశారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం 1873 సెప్టెంబర్ 24న పూలే తన అనుచరులతో కలిసి సమాన హక్కులను పొందడానికి సత్య శోధక సమాజ్‌ను ఏర్పాటు చేశారన్నారు. నిరక్షరాస్యురాలైన తన భార్య సావిత్రిబాయి పూలేకి విద్యాభ్యాసం నేర్పించి ఆమెను ఉపాధ్యాయినిగా తీర్చిదిద్దారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ మద్దు తాతయ్య మాస్టారు, గేదెలు సూర్యం, బొంగు శ్రీరాములు, శ్రీ నీలిమల దుర్గ ఆలయ కమిటీ చైర్మన్ నూలు ఈశ్వరరావు, కాపు సంఘం జిల్లా యువనేత టంకాల సుధాకర్, ఎంపిడిఓ పరిపాలనాధికారి కే.అప్పలనాయుడు, రామరాజు చారిటబుల్ ట్రస్ట్ అధినేత రామరాజు మాస్టారు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైంలో : దేశభక్తి పులకించే గొప్ప ప్రదేశం గాంధీ మందిరం అని డీఆర్‌డీఏ పీడీ డాక్టర్ డి.వి. విద్యాసాగర్ అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి, స్వాతంత్ర్య సమరయోధురాలు కస్తూరిబా గాంధీ జయంతి సందర్భంగా నగరంలోని శాంతినగర్ కాలనీలో ఉన్న స్వాతంత్ర్య సమరయోధుల స్మృతివనం-గాంధీ మందిరంలో మంగళవారం జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన గాంధీ మందిర కమిటీ ప్రతినిధి డాక్టర్ జామి భీమశంకర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖపాత్ర పోషించిన నేతలు సంఘ సంస్కర్తల విగ్రహాలను ఏర్పాటుచేయడంతో పాటు జాతీయ స్ఫూర్తిని నిలిపేందుకు కమిటీ బాధ్యులంతా కృషిచేస్తున్నామని తెలిపారు. తొలుత మహాత్మాగాంధీ, కస్తూరిబా గాంధీ, జ్యోతిరావుపూలే, సావిత్రాబాయి పూలే విగ్రహాలకు డీఆర్ డీఏ పీడీ పూలమాలలు వేశారు. పిడి విద్యాసాగర్ను జామి భీమశంకర్ సత్కరించగా, కొంక్యాన వేణుగోపాల్ జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో గాంధీ

మందిర కమిటీ ప్రతినిధులు సురంగి మోహనరావు, నటుకుల మోహన్, ప్రొఫెసర్ విష్ణుమూర్తి, నక్క శంకరరావు, గుత్తు చిన్నారావు, డాక్టర్ బాదాన దేవభూషణరావు, పొన్నాడ రవికుమార్, అనంతం భట్లు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళంలో : నగరంలోని కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ

కళాశాలలో జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ బి ఎస్ చక్రవర్తి, ప్రిన్సిపాల్ కె శివశంకర్‌లు పూలే చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. చక్రవర్తి మాట్లాడుతూ పూలే గొప్ప సంఘసంస్కర్త అని, అంటరానితనాన్ని రూపుమాపడానికి ఎంతో కృషి చేశారన్నారు. శివ శంకర్ మాట్లాడుతూ పూలే స్త్రీ విద్యకోసం ఎంతో పాటుపడ్డారని అందులో భాగంగానే మొట్టమొదటి బాలికలుకోసం మహిళా పాఠశాలను ఏర్పాటుచేశారన్నారు. మహిళలు విద్యను అభ్యసించడం వలన అన్ని రంగాలలో ముందుంటారని నమ్మిన వ్యక్తని, సత్య శోధక్ సమాజ్ స్థాపించి అణగారిన వర్గాలు కోసం పోరాటం చేశారన్నారు. ఎన్ఎస్ఎస్ పిఓ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ పూలే భార్య సావిత్రిబాయి పూలే కూడా అతని అడుగుజాడలలో నడిచిందని, నేటి యువత ఇలాంటి గొప్ప వ్యక్తులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డి. వెంకట అప్పారావు, యోగీశ్వరరావు, మౌనిక, లైబ్రేరియన్ కమల్ కుమార్, విద్యార్థినిలు పాల్గొన్నారు.

రణస్థలంలో : మహాత్మా జ్యోతి రావు పూలె జయంతి

సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఎచ్చెర్ల అసెంబ్లీ కన్వీనర్ నడుకుదిటి ఈశ్వరరావు (ఎన్ఈఆర్ రణస్థలం మండల కేంద్రం రామతీర్థం కూడలిలో గల ఆయన పూలే విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో లావేరు మండల పార్టీ అధ్యక్షులు ఇజ్జాడ శ్రీనివాసరావు, ఎస్సీ మోర్చా నాయకులు దుక్క ఆదినారాయణ, దన్నాన రాజేంద్ర, టొంపల అప్పలరాజు, రమేష్, సీనియర్ నాయకులు కాయిత రమణ, గురాల రఘునాథ్, గోవిందాసు త్రినాదరావు తదితరులు పాల్గొన్నారు.

కవిటిలో : సామాజిక విముక్తి ప్రదాత జ్యోతిరావు పూలే అని

ఎంపీపీ కడియాల పద్మా ప్రకాష్ అన్నారు. ఈమేరకు మంగళవారం మండలంలోని సిలగాం సచివాలయంలో జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎంపీపీ కడియాల పద్మ ప్రకాష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి,సామాజిక విప్లవకారుడు జ్యోతిరావు పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వి.సూర్యనారాయణ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి మన్మధరావు, ఎస్సై ప్రవీణ్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సోంపేటలో : వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం అవిశ్రాంతంగా కృషి చేసిన మహనీయుడు, సామాజిక కార్యకర్త మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు మంగళవారం సోంపేటలో జైభీం సేన శ్రీకాకుళం జిల్లాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. సంస్థ అధ్యక్షుడు నగిరి మోహనరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంఘంలో దురాచారాల నిర్మూలనకు, సామాజిక చైతన్యానికి పూలే చేసిన కృషి ఎనలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో కప్ప వెంకటరావు, చింత ప్రకాష్, బుస్కఈశ్వరరావు, మట్ట సూర్యనారాయణ, రవి, తదితరులు పాల్గొన్నారు.

చెరకు రైతులతో ముఖాముఖి సమావేశం

విశాలాంధ్ర-ఆమదాలవలస : మండలంలోని చెరకు రైతులు సమావేశం మంగళవారం నిమ్మతొర్లువాడ గ్రామంలో సర్పంచ్ సోమరాజు తేజేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామీణ సహజ ఫార్మా ప్రొడ్యూసింగ్ కంపెనీ సంస్థ సీఈవో మామిడి వెంకట సూర్యనారాయణ రైతులతో ముఖాముఖి నిర్వహించి బెల్లం తయారీలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించారు. నిమ్మతోర్లవాడ, మర్రికొత్తవలస, కొరపాం, చేపెన పేట గ్రామ చెరుకు సాగు చేస్తున్న రైతులతో గ్రామీణ సహజ ఫార్మర్ ప్రొడ్యూసింగ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ సమావేశం నిర్వహించి పొడి బెల్లం తయారీపై సూచనలను, మెలకువలను తెలిపారు. బెల్లం పొడిని తయారు చేయుటకు శిక్షణ కార్యక్రమాలకు గ్రామంలోని కొంతమంది రైతులను కూడా ఎంపిక చేయడం జరిగింది. అదేవిధంగా బెల్లాన్ని నిల్వ చేసుకునుటకు కోల్డ్ స్టోరేజ్ హౌస్ ను కూడా నిర్మించుటకు సిద్ధంగా ఉన్నామని సమావేశంలో రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవ సాయం రైతు నక్క చిరంజీవి మాట్లాడుతూ తను ఏ విధంగా బెల్లాన్ని తయారు చేస్తున్నది, సొంతగా మార్కెటింగ్ చేస్తున్నారో అన్నీ విషయాలను సమావేశంలో తెలిపారు. నాబార్డ్ సంస్థ వారు కూడా గ్రామంలోని రైతులతో గ్రూపులుగా ఏర్పాటు చేసి తెలి యజేశారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సోమరాజు తేజేశ్వరరావు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొనడం జరిగింది.

స.హ.చ. జనరల్ సెక్రెటరీగా ప్రత్తిపాటి ప్రసాద్

విశాలాంధ్ర-సరుబుజ్జిలి : శ్రీకాకుళం జిల్లా సమాచార హక్కు చట్టం జనరల్ సెక్రెటరీగా సరుబుజ్జిలి మండలం నందికొండ గ్రామానికి చెందిన జిల్లా మ్యారేజ్ రిజిస్టర్ ప్రత్తిపాటి ప్రసాదరావు నియమతులయ్యారు. ఈమేరకు సమాచార హక్కు చట్టం రాష్ట్ర అధ్యక్షుడు సుమిత్రానందన్ సోమవారం పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం నుంచి ఉత్తర్వులు విడుదల చేశారు. ప్రసాద్‌రావు ఎన్నిక పట్ల జిల్లా క్రైస్తవ సంఘాలు అభినందనలు తెలియజేశారు.

జగన్నాథపురంలో 'జగనన్న నీవే దిక్కు' కార్యక్రమం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం జగన్నాథపురం పంచాయతీలో సర్పంచ్ జోగి రాములమ్మ ఆధ్వర్యంలో, జగనన్న నీవే మా దిక్కు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాములమ్మ మాట్లాడుతూ, ఈరాష్ట్రంతో పాటు, జిల్లాకు, మండలానికి, జగన్నాథ పురం పంచాయతీలో ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు ఇచ్చి ఆదుకుంటున్నది జగనన్న అని అన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి, ప్రభుత్వం పథకాలు వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, వలంటీర్లు, పంచాయతీ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

గ్రామ వాలంటర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-కవిటీ : మండలంలో వివిధ గ్రామ పంచాయతీలలో ఖాళీగా ఉన్న 5 గ్రామ వాలంటీర్ పోస్టుల భర్తీకి ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని ఎంపిడీఓ పి.సూర్యనారాయణరెడ్డి ఒక ప్రకటన ద్వారా తెలిపారు.బోరివంక క్లస్టర్ 10 లో మహిళ(ఎస్సీ) కేటగిరీకి 1, జగతి క్లస్టర్-2లో బిసి(అల్) క్యాటగిరికి1, కవిటి క్లస్టర్ 18 పరిధిలో బీసీ (అల్) కేటగిరీకి1, కొజ్జిరియా క్లస్టర్ 7లో జనరల్ (అల్) క్యాటగిరి 1, మాణిక్యపురం క్లస్టర్ 9 పరిధిలో జనరల్(అల్) క్యాటగిరి1 ఖాళీగా ఉన్న గ్రామ వాలంటీర్ పోస్టుల భర్తీకి ఈనెల 11వ తేదీ నుండి 13వ తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎంపీడీవో సూర్యనారాయణరెడ్డి తెలిపారు. ఈనెల 14వ తేదీన దరఖాస్తుల స్వీకరణతో పాటు ఇంటర్వ్యూలు నిర్వహించి, అదేరోజు ఎంపిక కాబడిన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేస్తామని తెలిపారు. ఎంపిక కాబడిన వాలంటీర్లు అదేరోజున విధుల్లో చేరవలసి ఉంటుందని తెలిపారు.

నకిలీ నోట్లు డిపాజిట్‌పై బ్యాంకు సిబ్బంది ఫిర్యాదు

విశాలాంధ్ర-టెక్కలి : స్థానిక ప్రైవేట్ బ్యాంకు(యాక్సిస్ బ్యాంకు)లో గత నెల 29వ తేదీన రాత్రి 7.30 సమయంలో బ్యాంకు డిపాజిట్ యంత్రంలో గుర్తు తెలియని వ్యక్తి రూ.44వేలు (88-500 రూపాయల)దొంగ నోట్లను బ్యాంకు నగదు జమ యంత్రం ద్వారా వేయడంతో తాజాగా అవి దొంగ నోట్లుగా గుర్తించి మంగళవారం సదరు బ్యాంకు మేనేజర్ సుబ్రమణ్యం టెక్కలి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసారు. ఆయన పిర్యాదు మేరకు ఆ నగదు ఏ బ్యాంకు ఖాతాకు జమ అయ్యాయి, దొంగ నోట్లు ఎవరివి, సదరు వ్యక్తి లేదా వ్యక్తులు ఎవరు అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నామని.పూర్తి వివరాలు త్వరలో ఉన్నతాధికారుల సమక్షంలో వెల్లడిస్తామని తెలియజేశారు. బ్యాంకు సిబ్బంది పిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని తెలియజేస్తున్నామన్నారు.

అండర్ పాసేజ్ ఏర్పాటు చేయించండి

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : ఇచ్ఛాపురం పట్టణ మండల పరిధి మండపల్లి, తోటూరు, రత్తకన్న, బాలకృష్ణ పురం, కొలిగాం, పాయితారి, బిర్లంగి తదితర గ్రామాల ప్రజలు రైల్వే నార్త్ క్యాబిన్ వద్ద ఎల్సీ గేట్ వల్ల ఇబ్బందులు పడుతున్నారని ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు దృష్టికి స్థానిక 22వ వార్డ్ కౌన్సిలర్ కాళ్ళ దిలీప్, ఎంపీటీసీ కాళ్ళ గోపి, యువ సూర్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎం.రాంబాబులు తీసుకెళ్ళి సమస్య పరిష్కరించాలని విజ్ఞప్తి చేసారు. మంగళవారం ఇక్కడకు వచ్చిన ఎంపీని కలిసి దశాబ్దాలుగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అనారోగ్యంతో ఉండేవారిని అత్యవసరంగా తరలించే క్రమంలో కూడా అవస్థలు తప్పటంలేదని ఆయనకు వివరించారు. స్పందించిన ఎంపీ కచ్చితంగా అండర్ పాసెజ్ వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో పలువురు సంతృప్తిని వ్యక్తం చేసారు.

సైన్యంలో ఆఫీసర్ కేడర్ ఉద్యోగాలకు సహకరిస్తా

డిఫెన్స్ కెరియర్ గైడెన్స్ పుస్తకాన్ని ప్రారంభించిన ఎంపీ రామ్మోహన్‌నాయుడు

విశాలాంధ్ర-శ్రీకాకుళం : సైన్యంలో ఆఫీసర్ క్యాడర్ ఉద్యోగాల్లో చేరేందుకు సిద్ధమవుతున్న ఉత్తరాంధ్ర యువతకు తన సహకారం ఎప్పుడూ ఉంటుందని ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. నగరంలోని 80 ఫీట్ రోడ్ లో ఉన్న ఎంపీ కార్యాలయంలో మంగళవారం డిఫెన్స్ కెరీర్ గైడెన్స్ పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రాంత యువతకు సైన్యంలో ఆఫీసర్ కేడర్ స్థాయి ఉద్యోగులపై అవగాహన లేక, కిందిస్థాయి ఉద్యోగాలకే పరిమితం అయిపోతున్నారన్నారు. ఈ ఆలోచనతోనే సైన్యంలో ఆఫీసర్, సోల్జర్ స్థాయి ఉద్యోగాలకు అవగాహన కల్పిస్తూ ఇండియన్ ఆర్మీ కాలింగ్ సంస్థ డిఫెన్స్ కెరీర్ గైడెన్స్ డైరీ ని రూపొందించడం అభినందనీయమన్నారు. నోటిఫికేషన్లు ఎప్పుడు విడుదలవుతాయి, ఏ అర్హతల అవసరమవుతాయో వంటి వివరాలు పొందుపరిచారన్నారు. ఈ డైరీని పాఠశాలలో, గ్రంథాలయంలో ఉంచడం ద్వారా యువతకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్, బీటెక్ చేసిన విద్యార్థులు కూడా రాష్ట్ర, కేంద్ర నోటిఫికేషన్‌లకు సంబంధించిన అన్ని వివరాలు పొందుపరిచారన్నారు. మే నెలలో జరగనున్న ఇండియన్ ఆర్మీ కాలింగ్ ఎంట్రన్స్ పరీక్షకు ఈనెల 25 లోగో ఆన్లైన్ చేసుకోవాలని ఎంపీ విద్యార్థులకు సూచించారు. ఇండియన్ ఆర్మీ కాలింగ్ సంస్థ డైరెక్టర్ బి.వి.రమణ మాట్లాడుతూ ఇండియన్ కెరీర్ గైడెన్స్ పుస్తకాలను తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో 30 వేలు వరకు ప్రచురించడం జరిగిందన్నారు. పుస్తకాలు కావలసినవారు 6281284246 నెంబర్ కు సంప్రదించాలని కోరారు. డోర్ డెలివరీ సదుపాయం కూడా ఉందని చెప్పారు. సైన్యంలో చేరేందుకు ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఇండియన్ ఆర్మీ కాలింగ్ ఎంట్రన్స్ టెస్ట్‌కు సంబంధించి డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. ఇండియన్‌ఆర్మీకాలింగ్.కామ్ వెబ్సైట్లో ఆన్లైన్ చేసుకోవాలని కోరారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

నిరాశ్రయులను చేయకుండా కాపాడండి

విశాలాంధ్ర-కంచిలి : కంచిలి రైల్వే స్టేషన్‌కి ఆనుకొని ఉన్న స్థలంలో గత 30 సంవత్సరాలుగా ఉంటున్న తమను అక్కడి నుంచి తరిమెందుకు అధికారులు నోటీసులు ఇచ్చారని, తమ కుటుంబాలు రోడ్డున పడకుండా కాపాడాలంటూ ఎస్ఆర్సి పురం, కంచిలి మెయిన్ రోడ్డుకు చెందిన పలువురు స్థానిక ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు ను కోరారు. ఈ మేరకు మంగళవారం ఇచ్ఛాపురం వెళుతున్న ఎంపీని మార్గం మధ్యలో కంచిలి వద్ద, స్థానికులు కలిసి తమ ఆవేదన వ్యక్తం చేశారు. రైల్వే ట్రాక్ సమీపంలోని రైల్వే స్థలంలో రైల్వే అధికారులే పలు వ్యాపార సముదాయాలకు లీజుకు స్థలాన్ని ఇచ్చారన్నారు. వాటి పక్కనే ఉన్న స్థలంలో తాము 30 ఏళ్లుగా నివాసం ఉంటున్నామని ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. అక్కడి నుంచి వెళ్లిపోమంటే కుటుంబాలతో రోడ్డున పడతామన్నారు. రైల్వే ఉన్నతాధికారులతో మాట్లాడి తమకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీతోపాటు స్థానిక ఎమ్మెల్యే బెందాలం అశోక్, నాయకులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో చిరు వ్యాపారి దుర్మరణం

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : మండలంలోని కింతలి మిల్లు జంక్షన్ కు సమీపాన 16వ నెంబరు జాతీయ రహదారిపై మంగళవారం జరిగిన ప్రమాదంలో ఓ చిరు వ్యాపారి దుర్మరణం చెందాడు. తూర్పుగోదావరి జిల్లా కరప మండలం పెనుగుదురు గ్రామానికి చెందిన తుమ్మపల్లి సత్తిబాబు (43) శ్రీకాకుళం నగరం హయత్ నగరంలో నివాసం ఉంటూ మోటారు ద్విచక్ర వాహనంపై పచ్చళ్ళు వ్యాపారం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో ఉదయం 6 గంటల సమయంలో మోటారు ద్విచక్ర వాహనంతో శ్రీకాకుళం నుంచి ఎచ్చెర్ల వైపు వెళుతుండగా విశాఖ పట్నం వైపు వెళుతున్న ఒడిశా కు చెందిన కారు వెనకనుంచి ఢీకొనడంతో ఆయన అక్కడకక్కడే మృతి చెందాడు. ఈయనకు భార్య దుర్గ వరలక్ష్మి, కుమార్తె మల్లీశ్వరి, కుమారుడు సురేష్ ఉన్నారు. కుటుంబభారాన్ని మోస్తున్న ఆయన మృతి చెందడంతో ఆ కుటుంబానికి దిక్కు లేకుండా పోయింది. కారు డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు అనుమానిస్తున్నారు. ఎచ్చర్ల ఎస్సై వి సత్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పవన్ కళ్యాణ్‌ను ఆదరించండి : టెక్కలి నియోజకవర్గ ఇంచార్జి కిరణ్

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : రాష్ట్ర జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను ప్రజలు అందరూ ఆదరించాలని టెక్కలి నియోజకవర్గము జనసేన పార్టీ ఇంచార్జి కణితి కిరణ్ అన్నారు. గ్రామాల పర్యటన కార్యక్రమంలో భాగంగా 11వ రోజు మంగళవారం సంతబొమ్మాళి మండలం మర్రిపాడు పంచాయతీ సెలగపేట గ్రామంలో పర్యటించారు. ప్రతి ఇంటికి జనసేన సిద్ధాంతాలను వివరిస్తూ టెక్కలిలో జనసేన గెలిచిన వెంటనే చేయబోయే కార్యక్రమాలను వివరించారు. రాబోయే రోజుల్లో పవన్ కళ్యాణ్ మద్దతు ఇవ్వాలని, పవన్ కళ్యాణ్ మమ్మల్ని ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా కొంతమంది గ్రామస్థులు సమస్యలు కిరణ్ దృష్టికి తీసుకువెళ్లారు. ఉప్పు భూముల లీజ్ పెంపుకోసం, ఇంటింటి కొలయిల త్రాగునీటి కోసం, అర్హత ఉండి కూడా తమ వారికి వికలాంగ పెన్షన్ అందటం లేదని కిరణ్ కి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ జనసైనికులు లింగూడు భీమరావు, బై నాగ భూషణ్, బచ్చల జగదీష్, బచ్చల దిలీప్, దున్న గోవింద్, దున్న జ్ఞానేశ్వర్, రెయ్యి రమణా రావు, టెక్కలి నియోజకవర్గ నాయకులు అట్టాడ శ్రీధర్, పేడాడ త్రివేణి, లింగూడు కుమారస్వామి, బిడ్డ గవరయ్య, అబోతు వెంకటరమణ, బాలరాజు, సంజీవ్, గణేష్, శ్యామ్ సుందర్, బగాది క్రాంతి, గణపతి, స్వాదీన్, పవన్ , తదితర జనసైనికులు పాల్గొన్నారు.

విస్తారంగా రబీ వరి పంట

ఖరీఫ్‌నకు దీటుగా దిగుబడి

విశాలాంధ్ర-జలుమూరు : ఖరీఫ్ సాగుకు దీటుగా ఈ ఏడాది రబీ వరిసాగు విస్తారంగా దిగుబడి వచ్చింది. జలుమూరు మండలం జలుమూరు శ్రీముఖలింగం, అచ్చుతాపురం, కరవంజ తిమదాం పలుగ్రామాల్లో పంటలు పుష్కలంగా పండాయి. ఖరీఫ్ ధాన్యం చాలామేరకు జోరుగా విక్రయాలు సాగాయి. ముందే రబీ దిగుబడి రావడంతో చాలామంది రైతులు తమ ధాన్యాన్ని ఎవరు కొనుగోలుచేస్తారని రైతులు ఎదురుచూస్తున్నారు. వంశధార కాలువలు వల్ల ఈప్రాంతంలో పంటలకు అనుకూలించిందని పలువురు రైతులు ఆనందం వ్యక్తపరిచారు.

ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : ట్రిపుల్ ఐటి శ్రీకాకుళం క్యాంపస్‌లో సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి క్యాంపస్ డైరెక్టర్ ప్రొఫెసర్ పెద్దాడ జగదీశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుల వ్యవస్థ నిర్మూలనకు, మహిలోద్ధరణకు పూలే చేసిన సేవలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ట్రిపుల్ ఐటి ఏవో ముని రామకృష్ణ, అకాడమిక్ డీన్ మోహన్ కృష్ణ చౌదరి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ముకుందరావు తదితరులు పాల్గొన్నారు.

సాగునీటి కాలువలో గుర్రపు డెక్క

విశాలాంధ్ర-జలుమూరు : మండలంలోని వంశధార ఎడమ కాలువకు అనుసంధానంగా ఉన్న పిల్ల కాలువల్లో గుర్రపు డెక్క నాచు మొక్కలు కమ్మేసాయి. పాగోడు, చెన్నాయివలస, గొటివాడ, రామయ్య వలస, గ్రామాలకు సాగునీరు అందించే పిల్ల కాలువ గుర్రపు డెక్క తో కమ్మేసి ఉంది. కాలువలో గుర్రపు డెక్క తొలగించి శివారు భూములకు సాగునీరు అందించేలా చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేపట్టాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.

జోనంకిలో గడప గడపకు కార్యక్రమం

విశాలాంధ్ర-జలుమూరు: జోనంకి పంచాయతీ కూన లక్ష్మనాయుడుపేటలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ సిఎం, జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఆయన వివరించారు. ఏరాష్ట్రంలో కూడా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పాలన అందించడం లేదన్నారు. రానున్న రోజుల్లో ప్రజలకు మరింత సంక్షేమ పథకాల అమలు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాన గోపి, చల్లపేట పీఏసీఎస్ అధ్యక్షులు పాగోటి రాజప్పలనాయుడు,

జోనంకి సర్పంచ్ జి రమణమ్మ రమణ, ఎం. శ్యామలరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైసీపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

అదానీకి 6వేలు ఎకరాలు హారతి

- భావనపాడు పోర్టు పేరుతో అప్పగింత
-బుడగట్లపాలెం ఫిషింగ్ హార్బర్‌ను నిర్మించరు ఎందుకు?
- సిపిఎం సూటి ప్రశ్న

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: భావనపాడు పోర్టు పేరుతో 6000 ఎకరాలను హారతి ఇచ్చేందుకు జగన్ ప్రభుత్వం సిద్ధమవుతుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి తులసి దాస్ అన్నారు. మంగళవారం స్థానిక ఇందిరానగర్ కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ సంపదను అదానికి కట్టబెట్టడంలో మోదీతో జగన్ పోటీ పడుతున్నారని ఆయన చెప్పారు. రాష్ట్రంలో ఇప్పటికే కృష్ణపట్నం, గంగవరం పోర్టులతోపాటు హైడ్రో పవర్ ప్రాజెక్టులను అదానికి ఇచ్చేశారని చెప్పారు. భావనపాడుకు భూముల సేకరణ విషయంలో ప్రభుత్వం ఒకటి చెప్తూ ప్రజలకు మరొకటి చెప్తోందనీ, వాస్తవాలు మరోలా ఉన్నాయని చెప్పారు. పోర్టుకు 550 ఎకరాలు మాత్రమే సేకరిస్తామని ప్రజలకు చెప్పిన ప్రభుత్వం, అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సోషియో ఎకానమీ సర్వే పత్రాల్లో 1010 ఎకరాలు సేకరిస్తున్నామని పేర్కొందని అన్నారు. అధికారులతో ప్రభుత్వం అబద్ధాలు చెప్పిస్తుందన్నారు. వాస్తవానికి సెంట్రల్ గవర్నమెంట్ సాల్ట్ భూములు 2200 ఎకరాలు, సి ఆర్ జెడ్ భూములు 750 ఎకరాలు, తంపర భూములు 750 ఎకరాలు, మొత్తం కలిపి 6వేల ఎకరాలకు పైగా కట్టబెట్టెందుకు సిద్ధమవుతోందన్నారు. రూ.4వేలు కోట్లు ఖర్చు అయ్యే పోర్ట్ నిర్మాణానికి ప్రయత్నిస్తున్న ప్రభుత్వం, కేవలం రూ.400 కోట్లతో నిర్మాణమయ్యే బుడగట్లపాలెం ఫిషింగ్ హార్బర్ ఎందుకు నిర్మించడం లేదని సూటిగా ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం ఆదా నీ కోసం ఉందా మత్స్యకారుల కోసం ఉందో మత్స్య శాఖామంత్రి సీదిరి అప్పలరాజు చెప్పాలన్నారు. పోర్టు నిర్మాణంతో ఆరు మండలాల్లోని వేలాది ఎకరాలు ముంపునకు గురవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. పర్యావరణానికి, రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తుంటే టీడీపీ వైఖరేమిటో మాజీ మంత్రి అచ్చెన్నాయుడు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. భావనపాడు ఫిషింగ్ హార్బర్ నిర్మించాలని, అలాగే బుడగట్లపాలెంలో వెంటనే ఫిషింగ్ హార్బర్‌ను ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి డి గోవిందరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కృష్ణమూర్తి పాల్గొన్నారు.

పోలీసు కళా బృందం సందేశం 'స్ఫూర్తి'దాయకం

- జెడ్పీ చైర్ పర్సన్ పిరియా విజయ.
- చెడు అలవాట్లకు బానిస కావద్దు...
- చదువుపై దృష్టి సారించాలి : ఎస్పీ రాధిక

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: జిల్లా ఎస్పీ జి ఆర్ రాధిక ప్రత్యేక చొరవతో మహిళల భద్రతకు, విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు స్ఫూర్తి పోలీసు కళా బృందాలు నాటక రూపంలో అందించే సందేశం ఎంతో స్ఫూర్తిదాయకమైనదని జెడ్పి చైర్ పర్సన్ పిరియా విజయ పేర్కొన్నారు. విద్యార్థులు చదువుకునే వయసులో ఎటువంటి చెడు అలవాట్లుకు, వ్యసనాలకు బానిస అవ్వద్దుని చదువుపై దృష్టి సారించి అనుకున్న లక్ష్యం సాధించాలని ఎస్పీ జిఆర్ రాధిక పిలుపునిచ్చారు. మంగవారం జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో స్థానిక బాపూజీ కళా మందిరంలో ఎస్పీ జి ఆర్ రాధిక అధ్యక్షతన నిర్వహించిన స్ఫూర్తి పోలీస్ కళా బృందం ముగింపు కార్యక్రమంలో భాగంగా జెడ్పి చైర్ పర్సన్ పిరియా విజయ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్ఫూర్తి పోలీసు కళా బృందం వారు ప్రస్తుత సమాజంలో మహిళలు, యువకులు, విద్యార్థుని, విద్యార్థులు చెడు అలవాట్లు, వ్యాసనాలు, తాత్కాలిక సుఖాలుకు బానిసై ఎదుర్కొంటున్న సమస్యలు, జరుగుతున్న నేరాలు గురించి, ప్రేమ వలన కలిగే అనర్ధాలు, పిల్లలు తల్లిదండ్రులకు అబద్ధాలు చెప్పడం జరిగే పరిణామాలు వంటి అంశాలపై నాటక రూపంలో ప్రదర్శించారు. ఈ సందేశాత్మకమైన ప్రదర్శనలు వీక్షకులను ఎంతగానో ఆకర్శించాయి. ఈ సందర్భంగా జెడ్పి చైర్ పర్సన్ శ్రీమతి పిరియా విజయ మాట్లాడుతూ విద్యార్థులు యువకులు నీతి నిజాయితీ దృఢ సంకల్పంతో అనుకున్న లక్ష్యాన్ని చేరాలని ఆమె అన్నారు. ఎస్పీ జి ఆర్ రాధిక మాట్లాడుతూ మహిళల భద్రతకు ప్రాధాన్యతకై జిల్లా వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా మహిళ భద్రత, మహిళ చట్టాలు, ప్రస్తుత కాలంలో మహిళలపై ఏ రకంగా దాడులు జరుగుతున్నాయని అనే వివిధ అంశాలపై పోలీసు సిబ్బందిచే స్ఫూర్తి పోలీసు కళాబృందాలుగా ఏర్పడి 48 రోజుల పాటు 39 కళాశాలలో, 233 పాఠశాలలో సుమారు 366 గంటలు, 133 ప్రదర్శనలు జిల్లా వ్యాప్తంగా 34 మండలంలోని అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది అని ఎస్పీ తెలిపారు. ఈ స్ఫూర్తి పోలీసు కళా బృందం జిల్లాలో మూడు సబ్ డివిజన్‌లోను మూడు బృందాలుగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని రెండు రోజులు, ఉదయం, సాయంత్రం అవగాహన కల్పిస్తు మహిళ రక్షణకు గల చట్టాలు, గుడ్ టచ్-బ్యాడ్ టచ్, చైల్డ్ మ్యారేజ్‌లు వంటి అంశాలపై మరియు మత్తు పదార్థాలకు బానిస కావడం వలన కలిగే దుష్ప్రభావాలు, వ్యక్తిగతంగా, సామాజికంగా ఏవిధంగా నష్ట పోతన్నరాని అనే విషయంపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. స్ఫూర్తి కళా బృందం సభ్యులకు జ్ఞాపికలను జెడ్పి చైర్ పర్సన్, ఎస్పీ అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆదనపు ఎస్పీ టిపి విఠలేశ్వర్, టౌన్ డిఎస్పీ మహేంద్ర మాతే, దిశ పోలీసు స్టేషన్ డీఎస్పీ ఎస్. వాసు దేవ్, సిఐలు సతీష్ కుమార్, శ్రీనివాసరావు, సన్యాసి నాయుడు, ఎస్ఐలు ప్రవల్లిక, లక్ష్మీ, చంద్రకళ పాఠశాల, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

బాటసారుల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం

ఎంపీడీవో సూర్యనారాయణ రెడ్డి, ఎస్ఐ రాము

విశాలాంధ్ర-కవిటీ: బాటసారుల దాహార్తి నీ తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని ఎంపీడీవో సూర్యనారాయణ రెడ్డి, ఎస్ ఐ రాము అన్నారు. మేరకు మంగళవారం మండల కేంద్రమైన కవిటీ బస్టాండ్ లో స్థానిక సర్పంచ్ పూడి లక్ష్మణరావు ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సూర్యనారాయణ రెడ్డి,ఎస్ఐ రాము చేతుల మీదుగా చలివేంద్రం ప్రారంభించారు. కార్యక్రమంలో ఈవో వీరభద్ర స్వామి, మండల కో ఆప్షన్ సభ్యులు పాండవ చంద్రశేఖర్,మాజీ సర్పంచ్ బెందాళం వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు నీలాచలం, పి ఉమామహేశ్వరరావు, పి లక్ష్మణమూర్తి, జయ బాబు, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

మలగాం పంచాయతీలో ఉపాధి పనులు ప్రారంభం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం మలగాం పంచాయతీలో ఉపాధి హామీ పథకం పనులను గ్రామపంచాయతీ సర్పంచ్ ప్రతినిధి, మండల మత్స్యకార సంఘం అధ్యక్షుడు సూరాడ వెంకటేష్ మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మలగాం పంచాయతీ ఉపసర్పంచ్ కంది లచ్చయ్య, మాజీ సర్పంచ్ రట్టి పెరుమాలు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, వాలంటీర్లు, ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీను, మెట్లు పాల్గొన్నారు.

రాగిజావ సరఫరాకు స్టీలు గ్లాసులు వితరణ

విశాలాంధ్ర-సోంపేట : ఈ మండలం గొల్లగండి పంచాయతీ రామయ్యపట్నం గ్రామంలో ప్రాథమికపాఠశాలలో గల విద్యార్థులకు రాగి జావ సరఫరా చేయుటకు గొల్లగండి మత్స్యకార సొసైటీ అధ్యక్షుడు గందుపల్లి చినరాజారావు మంగళవారం స్టీలు గ్లాసులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకార కార్పోరేషన్ డైరెక్టర్ మద్దు రాజారావు, నాగమణి, హెచ్ఎం గోవిందరావు, భూదేవి తదితరులు పాల్గొన్నారు.

జనంకోసం జనసేన

విశాలాంధ్ర-సరుబుజ్జిలి : ఆమదాలవలస నియోజకవర్గం సరుబుజ్జిలి మండలం తెలికిపెంట పంచాయతి పర్వతాలు పేట, అగ్రహారం, గ్రామంలో ఆమదాలవలస నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ పేడాడ రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో ఇంటి ఇంటికి వెళ్లి జనసేన పార్టీ సిద్ధాంతాలు, షణ్ముఖ వ్యూహం, అధినేత కౌలు రైతులకి అండగా నిలబడే విధానం మరియు నియోజకవర్గంలో పార్టీ గెలిస్తే ప్రజల పక్షాన నిలబడి చేసే పనులు వివిధ అంశాలుతో కరపత్రం రూపంలో 'జనం కోసం జనసేన' కార్యక్రమంలో వివరించి గ్రామంలో ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలు తెలుసుకొని ఆ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు. ఆయనతో పాటుగా నియోజకవర్గం నాయకులు పైడి మురళి మోహన్ మండల నాయకులు ముద్దాడ్ల నాగరాజు, టంకాల తిరుపతి, రాకోటి రమేష్, కొంగరాపు మౌళి, మురాల మిన్నారావు, మోహన్, దుర్గాప్రసాద్, శ్రీధర్, రమేష్‌కోటి, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

అత్యవసర పరిస్థితుల్లో మహిళకు రక్తదానం

విశాలాంధ్ర-సోంపేట : కంచిలి మండలం బూరగాం గ్రామానికి చెందిన ఓ నిరుపేద మహిళ అనారోగ్యంతో సోంపేటలో గల ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స కోసం చేరింది. వైద్యులు అత్యవసరంగా శస్త్రచికిత్స చేయాలని నిర్ణయించారు. ఎ.పాజిటివ్ రక్తం అవసరమైంది. సోంపేటకు చెందిన హృదయం ఫౌండేషన్ సభ్యులు వెంటనే ముందుకొచ్చారు. ఫౌండేషన్ అధ్యక్షులు దుద్ది శ్రీనివాస్ స్పందించి తన మేనల్లుడు బెనర్జీ ద్వారా 6వసారి రక్తదానం జరిపించారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపకుడు కర్రి మిన్నారావు తదితరులు రక్తదాతకు కృతజ్ఞతలు తెలిపారు.

చలివేంద్రం సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-సోంపేట : మండుతున్న వేసవిలో పట్టణంలో గాంధీ మండపం కూడలిలో ఇచ్ఛాపురంనకుచెందిన యువసూర్య చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ట్రస్టు చైర్మన్ రాంబాబు, సోంపేట సర్పంచ్ నగిరి ప్రభావతి పేర్కొన్నారు. ఈ సందర్భంగా చలివేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మల్లా వెంకటరమణ, ఎంపీటీసి పొడుగుకామేష్, ట్రస్టు సభ్యులు మణికంఠ, బాలు, నవీన్, ఆశీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పోరు కెరటం 'కామ్రేడ్ పైల'

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: శ్రీకాకుళం సాయుధ పోరాట నిర్మాతల్లో ఒకరు సిపిఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ మాజీ కేంద్ర కమిటీ కార్యదర్శి, రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ పైల వాసుదేవరావు ప్రజా పోరు కెరటమని న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వంకల మాధవరావు అన్నారు. మంగళవారం మండలం రిట్టపాడులో కామ్రేడ్ పైల వాసుదేవరావు 13వ వర్ధంతి సభ జరిగింది. ఈ సభకు న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు గొరకల బాలకృష్ణ అధ్యక్షతన వహించారు. కార్యక్రమంలో న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు మాధవరావు మాట్లాడుతూ పైల వాసుదేవరావు భారత విప్లవోద్యమ నాయకుల్లో ఒకరని, పీడిత, తాడిత ప్రజల హక్కులకై సమరశీల పోరాటాలు నడిపిన మహోజ్ఞానుడని అన్నారు. 42 ఏళ్ల అజ్ఞాత జీవితంలో మడమ తిప్పన మహాయోధుడని కొనియాడారు. కేంద్రంలో మోడి ప్రభుత్వం రంగ సంస్థల అన్నింటిని ఆ దాని అంబానీ గ్రూపులకు తాకట్టు పెడుతోందని, పేదవాని బతుకు భారంగా మారుతుంది. నిరుద్యోగం విలయతాండవం చేస్తుంది. ముందుగా కామ్రేడ్ పైల స్థూపంపై అరుణ పతాకాన్ని పల్లేటి నారాయణరావు ఆవిష్కరించగా పైల రామారావు పూలమాలలు వేశారు. కార్యక్రమంలో పైల అప్పారావు పైల కృష్ణప్రసాద్, న్యూడెమోక్రసీ నాయకులు బైర కూర్మారావు, మాధవరావు, ప్రగతిశీల మహిళా సంఘం నాయకురాలు కుసుమ, ఈశ్వరమ్మ, హేమావతి, పిడిఎస్‌యు నాయకులు మద్దిల వినోద్‌లు పాల్గొన్నారు.

భద్రమ్మతల్లి ఆలయానికి శంకర్ ఆర్థిక సాయం

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్ : కోరిన కోరికలు తీర్చే బలగ భద్రమ్మ తల్లి ఆలయంపైన ఇటీవల పిడుగు పడడంతో ఆలయ శిఖరం కాస్త మరమ్మత్తులకు గురైంది. బలగ ప్రాంత వాసుల ఆహ్వానం మేరకు మంగళవారం టిడిపి శ్రీకాకుళం నియోజకవర్గ యువనాయకులు, సర్పంచ్ ల సంఘ జిల్లా అధ్యక్షులు గొండు శంకర్ ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి చిత్ర పటాన్ని గొండు శంకర్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ శిఖరం నిర్మాణ విషయమై గొండు శంకర్ కు వివరించారు. ఆయన వెంటనే స్పందించి తన వంతు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. దీంతో ఆలయ అర్చకులు, బలగప్రాంత వాసులు, భక్తులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. గొండు శంకర్ వెంట టిఎన్‌టియుసి నియోజకవర్గ అధ్యక్షులు రెడ్డి శంకర్, వైసిపి నగర అధ్యక్షులు సాదు వైకుంఠం, సాదు నాగు, భాన్న రమణ, రెడ్డి రాంబాబు, తంగి గణేష్, సాదు కోటి, మొకాళ్ళ రామారావు, గొండు రాము, తంగి నరసింగరావు, సాదు చిట్టి రాజు, బలగ గ్రామ పెద్దలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

ఫ్లెక్సీల ఏర్పాటుకు అనుమతివ్వాలి

విశాలాంధ్ర-టెక్కలి : టెక్కలి పట్టణంలో ఫ్లెక్సీలు ఏర్పాటుకు అనుమతివ్వాలని స్థానిక పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ ఈవో కూన వినోద్‌ను టెక్కలి టిడిపి నాయకులు మంగళవారం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టెక్కలి పట్టణ అధ్యక్షులు కోళ్ల లవకుమార్, హనుమంతు రామకృష్ణ, మామిడి రాము, పోలాకి చంద్రశేఖర్, కోళ్ల కామేష్, రేయ్యి ప్రీతీష్ చంద్ర, బెహరా కాళీ, దల్లి ప్రసాద్ రెడ్డి, పేరా మురళి, పరపటి చిన్నాయారెడ్డి, మల్లిపెద్ది మధు, గండి చంద్ర రావు, జీరు వెంకటరెడ్డి, కోరాడ రాంప్రసాద్, దారపు రాము, పంగ మన్మద రావు, ఇల్లా కుదండా, ప్రఫుల్లా పోరీడా, జగదీష్, ధవల శ్రీను,ముడిదాన ఆనంద్ కుమార్, ఢిల్లేశ్వర రావు, తోట రాజశేఖర్, సత్తారు మనోజ్, గండేటి భీమారావు, తెలగవలస అప్పన్న, దల్లి కృష్ణారావు, చితరు చంద్రశేఖర్, అప్పారావు, టెక్కలి మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి

విశ్వాలాంధ్ర-టెక్కలి : తెలుగుదేశం పార్టీ ఆదేశాలు మేరకు టెక్కలి పార్టీ కార్యాలయం లో మహాత్మా జ్యోతి రాపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా అతని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. భారతమాత ముద్దుబిడ్డ, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, అంటరానితనాన్ని రూపుమాపడానికి నిరంతరం కృషి చేసిన సామాజిక సంస్కర్త, మహిళా విద్యాభివృద్ధికి మార్గదర్శి, నిత్య స్ఫూర్తి ప్రదాత మహాత్మా జ్యోతీరావ్ పూలే అని అన్నారు. ఈ కార్యక్రమం లో టెక్కలి పట్టణ అధ్యక్షులు కోళ్ల లవకుమార్,హనుమంతు రామకృష్ణ, మామిడి రాము, పోలాకి చంద్రశేఖర్, కోళ్ల కామేష్, మెండ దమయంతి, బెహరా కాళీ,దల్లి ప్రసాద్ రెడ్డి, పేరా మురళి, పరపటి చిన్నాయారెడ్డి, మల్లిపెద్ది మధు, గండి చంద్ర రావు, జీరు వెంకటరెడ్డి, కోరాడ రాంప్రసాద్, దారపు రాము, పంగ మన్మద రావు, ఇల్లా కుదండా, ప్రఫుల్లా పోరీడా, జగదీష్, ధవల శ్రీను, ముడిదాన ఆనంద్ కుమార్, తోట రాజశేఖర్, సత్తారు మనోజ్, గండేటి భీమారావు, తెలగవలస అప్పన్న, ఆవల శ్రీరాములు, చితరు చంద్రశేఖర్, అప్పారావు, టెక్కలి మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాతపట్నం: మండలం కేంద్రంలో వెనకబడిన తరగతులు అభ్యున్నతకై ఎంతగానో కృషి చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా పాతపట్నం కోర్టు కూడలిలో ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహముకు పూలమాలతో సత్కరించిన బీజేపీ నాయకులు దుక్క శ్రీకాంత్ రెడ్డి సైన్యం. మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన కార్యక్రమాలు ఒకసారి గుర్తు చేసుకుంటూ ఆయన అడుగుజాడల్లో భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ సారథ్యంలో కేంద్రంలో గడిచిన 9 ఏళ్లలో బీసీ సంక్షేమ సంబంధించి చేసిన కార్యక్రమాల కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దుక్క శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ వెనకబడిన తరగతులకు సంబంధించి మోడీ ఎన్నో కార్యక్రమాలు చేశారని మచ్చుకు నీట్ పరీక్షల్లో రిజర్వేషన్ కల్పించడం, విద్యార్థులకు ఫ్రీ మెరిట్ స్కాలర్షిప్, ఎన్ సి బి సి ఏర్పాటు,కేంద్ర క్యాబినెట్లో 27 మందికి ఓబిసి మంత్రులు ఉండగా అందులో ఐదుగురు క్యాబినెట్ ర్యాంకులతో ఉండటం వలన ఓ బి సి ఆకాంక్షల పట్ల బిజెపికి ఎంత చిత్తశుద్ధి ఉందో తెలియజేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాతపట్నం మండలం బిజెపి నాయకులు అప్పారావు,పివి ప్రసాద్, బాబురావు,కృష్ణారావు,జన, వెంకట్,యశ్వంత్,వెంకటరమణ, సోమేశ్వరరావు మొదలగు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

13న విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

విశాలాంధ్ర-పలాస : పలాస 33/11 కె.వి. సబ్ స్టేషన్ ఆవరణలో ఈ నెల 13వ తేదీన ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహించబడుతుందని ఎపిఇపిడిసిఎల్ ఇ.ఇ (ఆపరేషన్) టెక్కలి వి.రాజశేఖర మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేదికలో విద్యుత్ వినియోగదారుల నుంచి లిఖితపూర్వకంగా సమస్యలు తీసుకుంటారని, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, విద్యుత్ బిల్లులు హెచ్చు తగ్గులు, కొత్త సర్వీసు జారీలో జాప్యం, విద్యుత్ నియంత్రికలు పాడైనవి, మార్చకపోవడం వంటి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు రావచ్చని తెలిపారు. అలాగే స్థానిక విద్యా వాహిని డిగ్రీ కళాశాల ఆవరణలో ఉదయం 10.30 నుంచి 11.30 గంటల వరకు చైర్‌పర్సన్, విశ్రాంతి న్యాయమూర్తి, బి.సత్యన్నారాయణ, కమిటీ సభ్యులు వి.శ్రీనివాస్ (టెక్నికల్), ఎస్.హరిబాబు (ఫైనాన్స్), డాక్టర్ సురేంద్రకుమార్ (ఇండిపెండెంట్)ల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నారని, దీనిని విజయవంతం చేయాలని కోరారు.

బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి పూలే

విశాలాంధ్ర-నందిగాం : బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, బీసీల సంక్షేమం కోసం పాటుపడిన మహాత్మ జ్యోతిరావు పూలే ఎంపీపీ నడుపూరు శ్రీరామ్మూర్తి పేర్కొన్నారు. పూలే జయంతి సందర్భంగా మంగళవారం నందిగామ మండల కార్యాలయంలో పూలే చిత్రపటానికి ఎంపీపీ శ్రీరామ్ మూర్తి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ బలహీనవర్గాల హక్కులు మహిళల అభ్యున్నతి కోసం కృషి చేసిన సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే అని అన్నారు. మహిళల అభ్యున్నతి కోసం కృషిచేసిన సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే అని సమాజంలో కులపరమైన వివక్షలు అన్యాయాలను రుపుమాపడానికి తన జీవితాన్ని ధారపోసిన మహత్ముడు జ్యోతిరావు పూలే అని ఎంపీపీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో చిన్ని జోగారావు, మలియా కృష్ణారావు, బాలక మధుసూదన్ రావు, ఇంజనీరింగ్ అధికారి సంతోష్, ఏపీవో నాగరాజు, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

రాగోలులో చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్ : రాగోలు గ్రామ పంచాయతీ మెయిన్ రోడ్డులో అయ్యప్ప అలయ నిర్మాణ సేవా సంఘం అధ్యక్షులు గుండ భాస్కరరావు గురుస్వామి ఆధ్వర్యంలో రూరల్ మాజీ జడ్పటీసీ సభ్యులు చిట్టి జనార్దన రావు మంగళవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గేదెల శెంగల రావు. మాజీ సర్పంచ్ యజ్జల గురుమూర్తి, ట్రస్టు సభ్యులు గేదెల ప్రసాదరావు. చల్ల రమణబాబు. చల్ల మాదవరావు. చల్ల గోవింద రావు. గోల్లంగి గురునాద్. పెద్దిన హరి .బొచ్చెన రాజేష్. ముద్దాడ డిల్లీ. చింతపల్లి శ్రీనివాసరావు. బట్న కృష్ణ. బట్న గోవింద. గుండ సింహాద్రి. నల్లాన శంకర్. తదితరులు పాల్గొన్నారు.

యునిసెఫ్ నుండి విద్యార్థులకు ప్రశంసా పత్రాలు

విశాలాంధ్ర-కవిటి : నిత్యజీవితంలో ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పరిశీలించి, పరిష్కార మార్గాలు అన్వేషించే క్రమంలో యునిసెఫ్ సౌజన్యంతో ఎస్సీఈఆర్టీ రూపొందించిన ఇన్నోవేషన్ ప్రోగ్రాంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నెలవంకలో చదువుతున్న 25 మంది విద్యార్థులు భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు ఎం రామ్మోహన్ రావు పర్యవేక్షణలో వివిధ ప్రాజెక్టులు రూపొందించి ఎస్సీఈఆర్టీ వెబ్సైట్లో నివేదించారు. వారి ప్రతిభకు మెచ్చి విద్యార్థులకు యునిసెఫ్ వారు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ ప్రశంసాపత్రాలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.మోహనరావు, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు ఎం రామ్మోహన్‌రావుల చేతులమీదుగా విద్యార్థులకు అందజేశారు.

కొనసాగుతున్న జేఈఈ మెయిన్స్

విశాలాంధ్ర-ఎచ్చర్ల : ఐఐటి, ఎన్ఐటి వంటి ప్రఖ్యాత సాంకేతిక విద్యాసంస్థల్లో ప్రవేశానికి నిర్వహిస్తున్న జేఈఈ మెయిన్స్ రెండో విడత ఆన్లైన్ పరీక్షలు మండలంలోని రెండు కేంద్రాల్లో కొనసాగుతున్నాయి. శ్రీ శివాని ఇంజనీరింగ్ కళాశాల (చిలకపాలెం) లో 160 కు 154 మంది, శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల (ఎచ్చెర్ల)లో 198కు 193 మంది మంగళవారం పరీక్షకు హాజరయ్యారు. రెండు కేంద్రాల్లో కలిపి మొత్తం 358కి 347 మంది పరీక్ష రాశారు.

ప్రతి ఇంటికి ప్రయోజనం చేకూర్చడమే జగనన్న లక్ష్యం

'జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం' కార్యక్రమంలో నాయకుల విస్తృత ప్రచారం

విశాలాంధ్ర-కవిటి : ప్రభుత్వం అందించే పథకాల ద్వారా ప్రతి ఇంటికి ప్రయోజనం కలిగిందని మళ్లీ ఆశీర్వదించితే మరింత ప్రయోజనం కలిగిస్తామని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని గొర్లపాడు పంచాయతీ పరిధిలో జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్, సీడ్‌ఆఫ్ చైర్మన్ శ్యాంప్రసాద్‌రెడ్డి, మోహనరావు, కార్యకర్తలు, నాయుకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

స్థానిక సర్పంచ్ పూడి లక్ష్మణరావు ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు పాండవ చంద్రశేఖర్,మాజీ సర్పంచ్ బెందాలం వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు పూడి నీలాచలం,యుగంధర్,వైయస్ రామణ,జయ బాబు తదితరులు పాల్గొన్నారు.

జగతిలో... మండల వైస్ ఎంపీపీ పూడి నేతాజీ, స్థానిక సర్పంచ్ పూడి వరప్రసాద్ ఆధ్వర్యంలోజగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాజపురంలో... పంచాయతీ మెట్టవీధిలో ఎంపీటీసీ సనపల కృష్ణారావు, పిఎసిఎస్ డైరెక్టర్ ఎన్ని అశోక్ ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమంలో సచివాలయం కోఆర్డినేటర్ బెందాళం ఢిల్లీ బాబు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తల తదితరులు పాల్గొన్నారు.

పొందూరులో : మా నమ్మకం నీవే జగనన్న మా భవిష్యత్తు

నువ్వే జగనన్న అనే నమ్మకాన్ని కల్పించే రీతులో మండల కేంద్రం పొందూరులో మండల పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్ కుమార్ ఎంపీపీ కిల్లి ఉషారాణి, కిల్లి నాగేశ్వరరావు, జడ్పిటిసి లోలు కాంతారావు, పిఎసిఎస్ అధ్యక్షులు కొంచాడ రమణమూర్తి,పట్టణ పార్టీ అధ్యక్షులు గాడు నాగరాజు ఆధ్వర్యంలో విస్తృత ప్రచార పర్యటన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైసీపీ యువజన ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్ గడవగడపకు ప్రభుత్వ కార్యక్రమాలలో భాగంగా పథకాలు అందుతున్నాయా? మీకు ఎటువంటి పథకాలు అందాయి? సక్రమంగా చేరుతున్నాయా? మీ చెంతకు ఏమైనా చేరలేదంటే చెప్పండి అంటూ గడప గడపకు వెళ్లి ప్రజలను ఆకట్టుకునే రీతిలో ప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో పొందూరు మేజర్ పంచాయతీ సర్పంచ్ రేగిడి లక్ష్మి, ఉప సర్పంచ్ అనకాపల్లి గోవిందరావు, ఆ ప్రాంత ఎంపీటీసీ వడగ పద్మావతి, పైడి రాజగోపాలరావు, కొంచాడ గిరిబాబు, అనకాపల్లి చిన్నారావు, వండాన సూరపు నాయుడు, బొడ్డేపల్లి ప్రసాదరావు, అనకాపల్లి సత్తిబాబు వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, పార్టీ కార్యకర్తలు అభిమానులు ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆమదాలవలసలో : కృష్ణాపురం పిఎసిఎస్ అధ్యక్షులు

గురుగుబెల్లి శ్రీనివాసరావు మంగళవారం చీమలవలసలోని ఎస్సీ, బీసీ కాలనీలో ఇంటింటికి వెళ్లి జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంపై వివరించారు. గృహస్తులు సానుకూలంగా స్పందించడంతో వారి గృహాలకు జగనన్న స్టిక్కర్లు అతికించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్స్ గురుగుబెల్లి హేమలత, దవల విమల శేఖర్, బోడేపల్లి నిలయ్యతోపాటు వాలంటీర్స్, గృహసా రథులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కొత్తూరు : వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మా నమ్మకం నీవే జగన్ అనే కార్యక్రమం మండలం నివగాం, సోమరాజపురం గ్రామాల్లో మంగళవారం వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసివరప్రసాద్ నాయుడు, పర్యటించారు. సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను ప్రజలకు లోతుగెడ్డ వివరించారు. ఈ పర్యటన లో స్థానిక వైసీపీ నాయుకులు పాల్గొన్నారు.

కంచిలిలో : ఎన్నికల సందర్భంగా ఇచ్చిన అన్ని హామీలను

నెరవేర్చిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని వచ్చే ఎన్నికల్లో సైతం ప్రజలంతా ఆదరించాలని స్థానిక జడ్పీ చైర్పర్సన్ పీరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు కోరారు. మండలంలోని ఎస్ఆర్పి పురం పంచాయతీలో మంగళవారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ దేవదాస్ రెడ్డి, పిఎసిఎస్ అధ్యక్షుడు గుమ్మడి రామదాసు, వైసీపీ మండల అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయం, ఇచ్ఛాపురం ఎఎంసి చైర్మన్ ఎన్ బాబురావు, సర్పంచ్ దొక్కరి తులసి బలరాం, నాయకులు కొనపల సురేష్, లడ్డు కేశవ పాత్రో, వాలంటీర్లు, గృహసారథులు, అభిమానులు పాల్గొన్నారు.